విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 8, మే 2025 | 8 పేజీలు

ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తే స్వాగతిస్తాం

- పాక్‌పై యుద్ధానికి పూనుకోవడం మంచిది కాదు
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

-వార్త మెయిన్‌లో

అకాల వర్షాలతో పంటలు నేల మట్టం

విశాలాంధ్ర-పలమనేరు: మండలంలో రెండు రోజులగా భారీ ఉరుములతో కూడిన ఈదురుగాలులకు, వర్షాలకు మామిడి ఇతర ఉద్యాన పంటలు రూరల్ మండలంలో అన్ని ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి కురుస్తున్న భారీ వర్షంతో పాటు ఈదురుగాలకు మామిడి.టమేటా అనేక రకాల ఉద్యాన పంటలు అన్ని నేలమట్టం అయ్యాయి. మంగళవారం రాత్రి 8 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు బారీ వర్షాలు బలమైన ఈదురుగాలులకు కోత దశలో ఉన్న మామిడి టమోటా తదితర ఉద్యాన పంటలు పూర్తిగా దెబ్బతింది వరుసక్రమంగా వారం రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు ఉద్యాన పంటలు అన్ని పూర్తిగా నేలపాలు అవుతున్నాయి. రైతులు పూర్తిగా నష్టపోతున్నారు ప్రతి ఏడాది మే నెలలో కురిసే అకాల వర్షాలకు మామిడి తోటల్లో కొమ్మలు విరిగి చెట్లలోని కాయలు నేల రాలిపోయి నష్టపోతున్నారు రాలిన కాయలను మార్కెట్టుకు తీసుకుపోతే అడిగేవాడు లేడు ఏదొ వాళ్ళకు తోచింది బిక్షం లాగా తీసుకునే పరిస్థితి ఏర్పడింది ఒక మూట 60 కిలోల కాయలకు వుంద రూపాయలు ఇస్తున్నారు. ఆటో బాడుగకు కూడా చాలదని రైతులు వాపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సంభవించే విపత్తుల కారణంగా సంభవించే అకాల వర్షాలకు నష్టపోతున్న ఉద్యాన రైతులకు ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

అల్లూరికి కలెక్టర్ నివాళి

గిరిజనుల సంక్షేమమే ధ్యేయం బ్రిటీష్ లపై పోరాడిన యోధుడు అల్లూరి సీతారామ రాజు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: గిరిజనుల సామాజిక, ఆర్థిక దుర్భర పరిస్థితులను చూసి చలించిపోయి వారి సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్లోని సమావేశ మందిరము నందు స్టీవెన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. విశాఖ జిల్లా పాండ్రంగిలో 1897 జులై 4న అల్లూరి సీతారామరాజు జన్మించారని, వారి స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు అని తెలిపారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధ్యమని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన మహాయోధులు అల్లూరు సీతారామరాజు అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర్యకాంక్షనురగిలించడంలో అల్లూరి సీతారామరాజు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. భారతదేశంలో బ్రిటిష్ వారు చేస్తున్న దోపిడీపై గిరిజన ప్రజలలో చైతన్యం కలిగించడంలో ప్రత్యేక కృషి చేశారని కొనియాడారు. కావున అల్లూరి సీతారామరాజు ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టీవెన్ సీఈవో మోహన్ కుమార్, దేశ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షకు 610 మంది హాజరు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో బుధవారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈ పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 610 (66.96శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకు గాను 610 అభ్యర్థులు హాజరయ్యారని వెరసి మొత్తం 66.96% హాజరయ్యారని, 301 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

తొలకరి దుక్కులు.. సాగు బాగు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తెలుగు గంగ నీటి ఆదరణతో ఖరీఫ్ వ్యవసాయ సాగుకి రైతులు సమాయత్తమవుతున్నారు. మండలంలోని రైతులు తెలుగు గంగ నీటి సరఫరా కారణంగా తెలుగు గంగా పరివాహక ప్రాంతాల రైతులు నారుమడులు సిద్ధం చేసుకుని, వేసవి దుక్కులు కొనసాగిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ వర్షాకాలం పై ఆధారపడి ఉంటుంది. వర్షాలు బాగా కురిస్తే, ఖరీఫ్ పంటలు బాగా పండి, రైతులకు లాభం కలుగుతుంది. వర్షాకాలం సరిగా లేకపోతే, పంటలు దెబ్బతింటాయి. రైతులు వర్షాకాలన్ని ఎదురు చూడకుండా గంగ నీటితో సిద్ధపడుతున్నారు. వేసవిలో పొలాలను దున్నుకోవడంతో కలుపు, చీడ పురుగులు నశిస్తాయి పొలం కూడా మెత్తబడి అధిక దిగుబడి పొందవచ్చనే అధికారుల సూచనలతో అన్నదాతలు పనులు మొదలుపెట్టారు. ఎండలో దున్నితే భూమికి బలం.పంటలు తీసుకున్న తర్వాత వెంటనే భూములు దున్నితే భూమికి బలం చేకూరుతుంది. రాలిన ఆకులతో భూమికి మల్చింగ్ చేసినట్లు అవుతుంది. అప్పుడే భూమి బాగా మరిగి పంటల దిగుబడి ఎక్కువగా వస్తుంది. వరి పంట కోసిన వెంటనే పొలం దుక్కులు దున్ని పెట్టుకుంటే వర్షాలు పడే నాటికి భూమిలో మంచి బలం చేకూరుతుంది. తొలకరిపలకరించిన వెంటనే ఎలాంటి పంటలు వేసుకున్నా దిగుబడి బాగుంటుంది. రైతులు అడుసుదుక్కులలో గట్లపై ఉన్న గడ్డిని తొలగించడంలో 'గనిమారా' పనులు జోరుగా సాగుతున్నాయి. ఖరీఫ్ సీజన్ వ్యవసాయంలో అధికారుల సలహాల మేరకే వ్యవసాయం కొనసాగిస్తున్నట్లు రైతులు తెలిపారు. సుమారు వెయ్యి హెక్టార్లలో వేసవి సాగు రైతులు చేస్తున్నారు.

ఆ భూములను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించరాదు

- పాలక మండలి అత్యవసర సమావేశంలో

టిటిడి ఇఒ, ఛైర్మన్

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడిం చారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం ఉదయం 11 గంటలకు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇది వరకే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడమైనది. ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏ లో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయింపునకు టిటిడి బోర్డు ఆమోదం తెల్పడమైనది. అదేవిధంగా తిరుపతి రూరల్ లోని సర్వే నెం.604లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్ లోని సర్వే నెంబర్ 588-ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించే

-2లో

కేటాయించరాదు

(మొదటి పేజీ తరువాయి) ప్రక్రియను వేగవంతం చేయాలని టిటిడి బోర్డు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు వి.ప్రశాంతి రెడ్డి, పనబాక లక్ష్మి, జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నపనేని సదాశివరావు, ఎం.శాంతారామ్, టి.జానకీదేవి, జీ.భానుప్రకాష్ రెడ్డి పాల్గొనగా, వర్చువల్ మీటింగ్ లో జ్యోతుల నెహ్రూ, ఎం.ఎస్. రాజు, ఎస్ నరేష్ కుమార్, సుచిత్ర ఎల్లా, ఎన్.నర్సిరెడ్డి, ఏ.మునికోటేశ్వర రావు, సుచిత్ర ఎల్లా,ఎన్.నర్సిరెడ్డి, ఏ.మునికోటేశ్వర రావు, దేవాదాయ శాఖ సెక్రటరీ వినయ్ చంద్, కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు.

టిడిపి నేతలు కార్యకర్తలతో మంత్రి నారా లోకేష్ సమావేశం

విశాలాంధ్ర-సత్యవేడు: రాష్ట్ర ఉన్నత విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం సాయంత్రం సత్యవేడుకు చేరుకున్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్తో కలిసి పట్టణంలోనే వారపు సంత స్థలంలో ఏర్పాటు చేసిన సమావేశ మందిరానికి చేరుకున్నారు. అక్కడ ఉత్తమ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన తర్వాత ఇతర నాయకులు కార్యకర్తలతో వేరే మందిరంలో సమావేశం నిర్వహించారు. అంతకు మునుపు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మద్దతు దారులు నియోజవర్గంలోని ఏడు మండలాల నుంచి ప్లే కార్డులతో సమావేశం మందిరానికి సమీపంలో పెట్రోల్ బంక్ వద్దకు చేరుకున్నారు.ఎమ్మెల్యే ఉండగా పార్టీ పరిశీలకులు పెత్తనం ఏమిటని నినాదించారు.దీంతో అడిషన్ ఎస్పి రవిమనోహరాచారి,సిఐ మురళి నాయుడు,ఎస్సై రామస్వామి ఆధ్వర్యంలో పోలీసు బృందం అక్కడికి చేరుకొని మంత్రి నారా లోకేష్ ఆగమనం సమయంలో ఎలాంటి ఆందోళన చేపట్టొద్దని అడిషనల్ ఎస్పీ మనోహర్ ఆచారి ఎమ్మెల్యే మద్దతు దారులైన టిడిపి కార్యకర్తలకు సూచించారు.అయితే తాము శాంతియుతంగా తమ సమస్యను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పిన అందుకు పోలీసులు ససేమిరా అన్నారు.అయితే ఎమ్మెల్యే ఆదిమూలంపై విధించిన పార్టీ సస్పెన్షన్ తొలగించాలని ముక్తకంఠంతో కార్యకర్తలు గల విప్పారు.కానీ పోలీసులు రూట్ క్లియర్ చేయడంతో మంత్రి నారా లోకేష్ యధావిధిగా నేరుగా సమావేశం మందిరంలోకి వెళ్లారు. ప్రధానంగా ఇటీవల ఎక్కడ చోటు చేసుకున్న కొన్ని పరిణామాలపై కార్యకర్తల నుంచి అభిప్రాయాలను స్వీకరించినట్టు తెలిసింది.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డు నందు వెలసి ఉండు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయమునందు స్వామి వారి ఆరాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు బుధవారం వైశాఖ శుద్ధ దశమినాడు స్వామి జీవ సమాధి ఆయన సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు మంగళ వాయిద్యాలతో, పుష్ప అలంకరణతో వైభవంగా రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కే కరుణాకర్ శెట్టి స్వర్ణకార సంఘ అధ్యక్షులు విశ్వనాచారి మాధవాచారి, గురుఆచారి రవి ఆచారి , సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మా భూముల జోలికి రాకండి

జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్‌కు స్పష్టం చేసిన రైతులు

విశాలాంధ్ర-సత్యవేడు: మా భూముల జోలికి రావద్దని పలువురు రైతులు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్‌కు స్పష్టం చేశారు. రెండో విడత భూసేకరణ సంబంధించి బుధవారం సత్యవేడు రెవెన్యూ కార్యాలయంలో సులూరుపేట ఆర్డీవో కిరణ్మయి, ఇన్చార్జ్ తహసిల్దార్ రాజశేఖర్తో కలిసి ఇరుగులం, కొల్లడం, రాళ్లకుప్పం, పెద్ద ఈటిపాకం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో భూసేకరణకు సంబంధించి రైతుల అభిప్రాయాలను జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరుగులం రైతు కాశీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మొదటి విడతలో ఇచ్చి ఖాళీగా ఉన్న భూముల్లో ఒక ఇటుక కూడా పెట్టలేదన్నారు. పైగా స్థానికంగా భూములు ఇచ్చిన వారికి 10 నుంచి 15 వేల రూపాయలు వేతనాల ఉద్యోగాలు తప్ప ఉన్నత క్యాడర్ కు సంబంధించి ఒక్క ఉద్యోగం కూడా లేదన్నారు. ఉన్నత క్యాడర్ ఉద్యోగాలన్నీ స్థానికేతరులకే దక్కుతున్నట్టు ఆయన జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే ఖాళీగా ఉన్న భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసిన తర్వాత తదుపరి భూసేకరణ చేయాల తప్ప, ముందుగానే రెండో విడత భూసేకరణకు శ్రీకారం చుట్టడం సబబు కాదన్నారు. అయితే రైతులెవరు భూములు ఇచ్చేదానికి సిద్ధంగా లేదని తెగేసి చెప్పారు. మా భూములపై పడడం కన్న పక్కనే ఉన్న బత్తుల వల్లం, చిలమత్తూరు ప్రాంతాలలో భూ సేకరణ చేయాలని కోరారు. ఇక్కడ శ్రీసిటీ ఏర్పాటు సమయంలో భూముల రిజిస్ట్రేషన్ పై విధించిన నిషేధాన్ని ఇంతవరకు

తొలగించ లేదన్నారు. తద్వారా మా భూములను అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. మా పిల్లలకు వివాహాలు జరపాలన్న, ఇండ్లపై రుణాలు పొందాలన్న సాధ్యం కావడం లేదు అన్నారు. ఇదే తరహాలో పలువురు రైతులు వారి అభిప్రాయాలను నిర్మోమాటంగా కుండ బద్దలు కొట్టినట్టు స్పష్టం చేశారు. అయితే దీనిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జోక్యం చేసుకొని మరోసారి సమావేశం నిర్వహిస్తానని రైతులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రైతులు సుశీల్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, బాలసుందరం రెడ్డి, రజనీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హైవేపై డ్యాం పగలగొట్టింది ఎవరు?

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో హైస్కూల్ కు సమీపంలో ఉన్న రాజ్ కాలవపై నిర్మించిన డ్యామ్ను ఎవరు పగలగొట్టారో తెలుసుకోవడంలో సంబంధిత అధికారులు విఫలం అయ్యారా అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో హై స్కూల్ నుండి కుప్పం తిరుపతి జాతీయ రహదారి కింద నుండి నీళు వెళ్ళుటకు ఒక డ్యామ్ ను నిర్మించడం జరిగింది . ఎన్నో సంవత్సరాలుగా ఈ డాం ద్వారా వర్షపు నీరు ఎక్కువ మోతాదులో బైరెడ్డిపల్లి కిలేరులోకి వెళ్ళేది, కొద్ది సంవత్సరాలకు ముందు పైపులు వేసి ఒకవైపు డ్యామ్ యొక్క గోడలు తొలగించడం జరిగింది. ఇప్పుడు మరొకవైపు ఉన్న డ్యాము గోడను తొలగించడం జరిగింది, పైపుల సహాయంతో తక్కువ డ్రైనేజీ నీరు మాత్రం వస్తుంది. డ్రైనేజీ నీకు వెళ్లే కాలువ ఉన్న స్థలం ఎవరిదో ఏమో కానీ డ్రైనేజీ వెళ్లే కాలువకు మాత్రము అంతరాయం కలిగింది అదికాక రోడ్డుపై నిర్మించిన డ్యామ్ ను పగలకొట్టడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చినది తెలియ రావట్లేదు మరి పబ్లిక్ గా జాతీయ రహదారిపై ఉన్న డ్యామ్ ను పగలగొట్టి ప్రత్యామ్నాయంగా పైపులు నిర్మించుకుంటూ ఉంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి మార్గం మధ్యలో ఉన్నటువంటి డ్యామ్ గురించి ఆరా తీయవలసి ఉన్నది. ప్రభుత్వం నిర్మించినటు వంటి కట్టడాలను తొలగించుటకు అనేక విధాలైన చట్టపరమైన అనుమతులు అవసరం ఉన్నది, అయినప్పటికీ ఇంత సింపుల్గా ఈ డ్యామ్ ని తొలగించడంలో బడాబడా అధికారుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తునది. ఈ మండలంలో రోడ్డు ప్రక్కన ఉన్న చెట్లను రాత్రికి రాత్రే కోసి తరలిస్తూ ఉండడం తెలిసిన విషయమే అదేవిధంగా ఈ డ్యాములు కొట్టే పరిణామం కూడా కొత్తేమీ కాదు అయినప్పటికీ ఈ విధమైన చర్యలను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

అకాల వర్షాలతో మామిడి రైతులకు అపార నష్టం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు గ్రామీణపరిసర ప్రాంతాల్లో గాలి వాన బీభత్సం తో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రకృతి విలయ తాండవానికి రైతు నివ్వెర పోయాడు. మంగళవారం సాయంత్రం ఓ మోస్తారుగా వర్షం కురిసింది. ఈ వర్షానికి తోడుగా పెనుగాలులు వీయడంతో భారీ స్థాయిలో మామిడికాయ నేలరాలాయి. తొర్రూరు, గోపాలకృష్ణాపురం నేసనూరు, బొజ్జనోత్తం చుట్టూ గ్రామ పరిధిలో అరకొర మామిడి పంటతో ఉంటే ప్రకృతి వైపరీత్యముతో ఉన్నటువంటి మామిడికాయలు అన్ని నేలరాలి పోయాయి. పూత దశ నుంచి మందులు కొట్టి అరాకొర ఉన్నటువంటి పంట పూర్తిగా నేలమయం అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఒక సర్వే చేసి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చుట్టూ ఉన్నటువంటి రైతులు కోరుతున్నారు.

వైభవోపేతంగా రెండో రోజు పద్మావతి పరిణయోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుగుతున్న శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు రెండో రోజు వైభవంగా జరిగాయి. శ్రీ పద్మావతీ శ్రీనివాసుల పరిణయోత్సవ మహోత్సవంలో రెండవ రోజైన వైశాఖశుద్ధ దశమి తిథి అలనాటి వివాహ సుముహూర్త దినమని పురాణ ప్రశస్తి. కనుక ఈ మూడు రోజుల పద్మావతీ పరిణయోత్సవంలో రెండవ రోజుకు ప్రత్యేకత ఉంది. బుధవారం సాయంత్రం శ్రీ మాలయప్ప స్వామివారు అశ్వవాహనాన్ని అధిరోహించి సకల సార్వభౌమాధికార లాంఛనాలతో బయలుదేరి, వెంట వేరు వేరు బంగారు తిరుచ్చీలపై శ్రీదేవి మరియు భూదేవి అనుసరించగా నారాయణగిరి ఉద్యానవనానికి చేరుకున్నారు. మొదటిరోజు మాదిరే శ్రీ స్వామివారికి అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలబంతులాట, నూతన వస్త్రధారణ తదితర కార్యక్రమాలు పూర్తయిన తరువాత కొలువు జరిగింది. ఈ కొలువులో చతుర్వేద పారాయణం అనంతరం, అమృత వర్షిణి, హిందూస్థాని,ఆనంద భైరవి, కళ్యాణి, దర్బార్ రాగాలలో వాయిద్య విన్యాసాలు, శ్రీ పద్మావతి శ్రీనివాస దివ్య వివాహ ఘట్ట హరికథా పారాయణం, అన్నమాచార్య సంకీర్తన వైభవం ఇత్యాది కార్యక్రమాలు రసరమ్యంగా నిర్వహించారు. ఆ తరువాత శ్రీవారు దేవేరులతో పల్లకినెక్కి తిరువీధులగుండా ఊరేగుతూ ఆలయంలోకి ప్రవేశం చేశారు. ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డీఎల్‌పీఓ కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకురండి

- నెల్లూరు జడ్పీ సి. ఈ.వో విద్యా రమ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న డి.ఎల్.డి.వో కార్యాలయాన్ని త్వరిత గతిన వినియోగంలోకి తీసుకురావాలని నెల్లూరు జడ్పీ సి.ఈ.వో విద్యా రమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయంలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తి స్థాయిలో ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అన్ని పథకాలు ప్రజలకు త్వరిత గతిన అందించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యాలయంలో డి.ఎల్.డి.వో తో పాటు డి.ఎల్.పి.వో,డ్వామా ఏ.పి.డి, 15 మంది సిబ్బంది ఉంటారు అన్నారు. ఈమె వెంట ఇన్చార్జి డి.ఎల్.డి. ఓ సుస్మిత రెడ్డి, గూడూరు ఎంపిడివో మధుసూదన్ రావు, పి.ఆర్.ఏ.ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాతపాలెం పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం పాతపాలెం పంచాయతీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులు పాతపాలెం పంచాయతీ జనసేన పార్టీ సర్పంచ్ లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేయించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను దిబ్బలను నిలిచి ఉన్న మురికి నీటిని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ధనలక్ష్మి, మండల విస్తరణ అధికారి శ్యామల, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, పంచాయతీలోని ప్రజలు లోకయ్య, ప్రవీణ్, చందు, సుబ్రహ్మణ్యం, జ్ఞాన ప్రకాష్, వేణుగోపాల్, సుధాకర్, పంచాయతీలోని ప్రజలు పాల్గొన్నారు.

భారత ఆర్మీకి ధన్యవాదాలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ విద్యార్థులు స్వీట్లు పంచుకుంటూ భారత త్రివిధ దళాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద కోచింగ్ సెంటర్ కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్లో అదేవిధంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్లో మన త్రివిధ దళాలు చేపట్టిన ప్రతీకార దాడిని అభినందించారు. పాకిస్తాన్ తీవ్రవాదులపై ఎప్పుడెప్పుడు ప్రతీకారం తీర్చుకుంటారో అని ఎదురుచూస్తున్న భారత ప్రజలకు బుధవారం ఉదయం 1:44 నిమిషాలకు భారత సైన్యం చేపట్టిన ప్రతీకర దాడి చాలా ఆనందాన్ని కలిగించింది అన్నారు. మరొక్కసారి పాకిస్తాన్ ఇటువంటి తీవ్రవాద చర్యలను చేపడితే ప్రపంచ పటంలో పాకిస్తాన్ లేకుండా చూడాలి అన్నారు. భారతదేశం తీసుకున్నటువంటి ఉగ్రవాద వ్యతిరేక చర్యలను ప్రపంచంలోని అన్ని దేశాలు సమర్థిస్తున్నాయి అన్నారు. దేశ ప్రజలందరూ ముఖ్యంగా విద్యార్థుల యువత అందరూ కలిసికట్టుగా ఉండి దేశం కోసం పని చేయాలని ఇటువంటి తీవ్రవాదాన్ని దేశంలో లేకుండా చూడాలి అని ఆకాంక్షించారు. ఇంకా మన దేశంలో కూడా పాకిస్తాన్ సానుభూతిపరులు ఉన్నారని వారు వెంటనే దేశాన్ని విడిచి వెళ్లాలి అన్నారు. భారత ప్రధానమంత్రి త్రివిధ దళాల అధిపతి మరియు విదేశాంగ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పౌరులందరికీ స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయురాలు సరిత విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం లేకుండా గంగమ్మ దర్శనం: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి: తాతయ్యగుంట గంగమ్మ జాతర వైభవంగా ప్రారంభమయ్యాయి. చాటింపు తరువాత బుధవారం భక్తులు బైరాగి వేషంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఆలయ అధికారులు, ఉత్సవకమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆలయప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధిపనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బైరాగి వేషం వేసుకున్న పిల్లల కోరిక మేరకు వాళ్ళతో ఎమ్మెల్యే ఫోటో దిగారు. కాగా భక్తులకు మెరుగైన దర్శనం కల్పించడమే తమ మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సామాన్యులకు శీఘ్రగతిన దర్శనం కల్పించడంతో పాటు ప్రత్యేక దర్శనం చేసుకునే వారికి ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మొదటి రోజు పదివేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆయన చెప్పారు. గురువారం బండ వేషంతో అమ్మవారిని భక్తులు మొక్కులు తీర్చుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి తాసిల్దార్ హనుమంతు నాయక్ వారికి దళిత సంఘాలు ప్రతినెల 30వ తేదీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ తో పాటు అదే రోజు సాయంత్రం సివిల్ డే దళిత సంఘాల్లో ఆధ్వర్యంలో జరపాలని విన్నత పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిగం అంబేద్కర్ సేవా సంఘం మునుస్వామి బహుజన సేవా సమితి కార్యదర్శి వై శేఖర్ బాబు దళిత నాయకుడు చెక్కల గంగాధరం మాజీ సర్పంచ్ వేణుగోపాల్ చెడిగొట్టుపల్లి శ్రీనాథ్ తాసిల్దార్ ను కలిశారు మాట్లాడుతూ జిల్లా డివిజన్ స్థాయిలో మూడు నెలలకు ఒకసారి మండల స్థాయిలో ప్రతినెల జరిపించాలని జీవోలో ఉన్నది రాజకీయ నాయకులకు సంబంధం లేకుండా తాసిల్దార్ దళిత సంఘాలను గుర్తించి వారు విజిలెన్స్ మరియు మౌంటరింగ్ కమిటీ సబ్యులు నియమించాలని దళిత నాయకులు కోరారు.

మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: శ్రీసిటీలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఘన స్వాగతం పలికారు.

9న వాహనాలు వేలం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 9 న వాహనాలు వేలం వేయనున్నట్లు సిఐ మురళీ మోహన్ తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు నిర్దేశించిన దరావతు చెల్లించి వేలం పాట పడుకోవచ్చు అన్నారు. ఈ వేలం పాటకు వచ్చే వారు ఆధార్ కార్డు తీసుకుని రావాలాన్నారు. వివరాలకు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ దంపతులకు సన్మానం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను తెలుగుదేశం పార్టీ నేత, ఎస్ జె జువెలరీస్ అధినేత పొట్లపూడి రాజేష్ ఘనంగా సన్మానించారు. నాయుడుపేట లో జరిగిన శ్రీ పోలేరమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పొట్లపూడి రాజేష్ నివాసంలో జరిగిన జాతర విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు రాజేష్ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

చలివేంద్ర ప్రారంభం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని సురేంద్ర నగరం ఆటో స్టాండ్ వద్ద ఇవోపిఆర్డి నగరత్నమ్మ చేతులమీదుగా బుధవారం పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవికి ప్రజలకు చలివేంద్ర కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామప్రజలు సంతోషం వ్యక్తం పరిచారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన అవసరం

- గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా

విశాలాంధ్ర-గూడూరు: తుపాను, వరదల సమయాల్లో సముద్ర తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కలిగి ఉండాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పేర్కొన్నారు. గూడూరు పట్టణం లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ఉత్తర్వుల మేరకు గూడూరు నియోజకవర్గం పరిధిలోని కోట మండలం గోవిందపల్లి గ్రామంలో గురువారం ఉదయం 8 గంటల నుండి ఎస్.డి.ఆర్.ఎఫ్ సహకారంతో పోలీసులు, పలు శాఖల అధికారుల సమన్వయం తో మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని తీర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని, విపత్తులు, వరదల సమయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజక వర్గం యదమరి లోని గంగమ్మ జాతరలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కె మురళీమోహన్ పాల్గొన్నారు. యాదమరి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరము అత్యంత వైభవముగా జరిగే గంగమ్మ జాతర మంగళవారం ఘనముగా జరిగింది. జాతరకు ముఖ్య అతిథిగా హాజరైన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కే.మురళీమోహన్‌కి యాదమరి మండల నాయకులు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భముగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా అమ్మవారు చల్లని చూపులతో ప్రజలపై వైపు చూడాలని ఆయన కోరుకున్నారు.

ఇండియన్ ఆర్మీ ధైర్య, సాహసాలకు సెల్యూట్

కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు

విశాలాంధ్ర-తిరుపతి: భారతదేశంలో అశాంతిని, మారణహోమం సృష్టిస్తూ పాకిస్తాన్ అండతో దేశ సరిహద్దులకు అవతల దాక్కున్న ఉగ్రమూకల స్థావరాలను ఆపరేషన్ సింధూర్ చేపట్టి ధైర్య సాహసాలతో ధ్వంసం చేసిన భారత దేశ సైన్యానికి సెల్యూట్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలియజేశారు. ఉగ్రవాదులను అంతంచేడానికి పాకిస్తాన్ లోని 4, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో 6 చోట్ల ఉన్న ఉగ్రవాద శిక్షణ శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం చేసిన దాడులు ఉగ్రవాదులకే కాకుండా వారిని ప్రోత్సహిస్తున్న వారి గుండెలను సైతం బద్దలు కొట్టాయన్నారు. మరోసారి భారతదేశంలో దాడులకు పాల్పడాలంటే వెన్నులో వణుకు వచ్చేలా భారత సైన్యం సాహసోపేతంగా చేసిన దాడులు పెహల్గాం మృతుల ఆత్మలనే కాకుండా యావత్ భారత ప్రజల హృదయాలను సంతోషపరిచిందన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశ సైన్యం శక్తిసామర్థ్యాలను తెలియజేసినట్లయ్యిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రజలకు చిన్న దెబ్బ తగలకుండా ఉగ్ర వాదుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని చేసిన దాడులను యావత్ ప్రపంచాన్ని అబ్బురపరిచాయని తెలిపారు. భారతీయుడిగా తాను ఈ దాడులను సమర్థిస్తూ భారత సైన్యానికి సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగ అధ్యక్షులతో మాజీ మంత్రి ఆర్కే రోజా సమీక్ష

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో పుత్తూరు మున్సిపాలిటీ అనుబంధ విభాగ అధ్యక్షులతో మాజీ మంత్రి ఆర్.కె.రోజా బుధవారం సమీక్ష సమావేశమై పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి రోజాకి నూతనంగా ఎన్నుకున్న మున్సిపాలిటీ అనుబంధం విభాగ అధ్యక్షులు, నాయకులు మర్యాదపూర్వకంగా గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం మాజీ మంత్రి ఆర్ కే రోజా నూతనంగా నియమితులైన మున్సిపాలిటీ అనుబంధం విభాగ అధ్యక్షులకు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కేవిబి పేట గ్రామంలో బుధవారం వైభవంగా గంగమ్మ జాతర ముగిసింది. మంగళవారం రాత్రి ఇంటింటా గంగమ్మ ను ఊరేగించారు. ఈ సందర్భంగా ఇంటిలాగా భక్తులు అమ్మవారికి కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణ సంచాలు పేలుస్తూ గంగమ్మకు యువతను చేపట్టిన వేషాలు పలువురును ఎంతగానో ఆకట్టుకుంది. గ్రామం మమంత విద్యుత్ దీపాలతో అలంకరించారు. వీధులలో చలువ పందిళ్లు వేశారు. బుధవారం నడివీధి గంగమ్మకు విశ్రాంతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాజు కుటుంబ సభ్యులతో గంగమ్మకు మొక్కులు తెచ్చుకున్నారు. అదేవిధంగా టిడిపి యువత అధ్యక్షులు ఢిల్లీ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జేడి నెల్లూరు టిడిపి నాయకుడు కిసాన్ చంద్, చాణిక్య ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ నాయకులు ఆర్ బాలాజీ, ఎం ధనంజయ వర్మ, లోకనాథం నాయుడు సర్పంచులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర నిర్వహించారు.

ఆరాధన మహోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరు పేట పట్టణం లోని జీఎన్టి రోడ్డులో కొలువై ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం లో 332 వ ఆరాధన మహోత్సవాలు బుధవారం నుండి ఘనంగా ప్రారంభించారు, ఈ మహోత్సవాలలో భాగంగా ముందుగా గోపూజ తో ఉత్సవాలను ప్రారంభించారు, ఆలయ కమిటీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిచిట్టేటి పెరుమాళ్ దంపతులు,చిట్టేటి రాందాస్ దంపతులు చేతులు మీదుగా గోవుకు నూతన వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం గణపతి పూజలు నిర్వహించడం జరిగింది,అలాగే బ్రహ్మేంద్ర స్వామి,గోవిందమ్మ మూలవిరాట్లకు వేదపండితులు ప్రత్యేక అభిషేకాలు చేసి పుష్పాలంకారణాలు చేశారు,ఈ పూజల్లో తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భముగా ఆయనకు ఆలయ మర్యాదలు అందజేశారు. అనంతరం ఆలయ ఆవరణం లో హోమాలు వేసి పూర్ణాహుతి పూజలు చేశారు, ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయం వద్ద అందరికి అన్న ప్రసాదాలు పంచిపెట్టారు, ఈ పూజల్లోచిట్టేటి విజయ్ కుమార్, సులేటి రమణయ్య, బట్టా సుబ్రహ్మణ్యం. అర్చకులు భాస్కరం శివకృష్ణ స్వామి, షణ్ముఖ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర-చిత్తూరు: కూటమి ప్రభుత్వం ఆశాలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. కనీస వేతనము26 వేలు ఇవ్వాలి. ఆశాలకు ప్రకటించిన రాయితీలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవోలు విడుదల చేయాలని,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మరి, డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆశ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆశా కార్మికుల సమస్యల పైన ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మరి, మమత, ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా డిఎంహెచ్ఓకి వినతి పత్రం ఇవ్వడం. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు కోదండయ్య నాగరాజు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చందా మరి ఆరంజి మాట్లాడుతూ రాజ్యసభలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ ఆశాలకు వేతనాలు పెంచి ఉద్యోగ గుర్తింపు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పెద్దలు చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గ్రాజువిటీ కింద లక్ష ,50,000, 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాల వయోపరిమించిన పెంచుతూ మేటర్నటీ లీవుల కింద 180 రోజులు ఇస్తామని ప్రకటించడం జరిగింది ప్రకటనకు పరిమితం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన విధంగా జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు వేతనాలు పెంచాలని ఉద్యోగానికి భద్రత కల్పించాలని ఆశాల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. మేము గత 18 సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను, ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి సర్వేల రూపంలో తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక భూమిక పోషిస్తున్న ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేలకు పెంచాలని, అధికారులు ఆశాలకు కేటాయించిన పనులనే చేపించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇచ్చి ప్రతి నెల పెన్షన్ 10 వేలు రూపాయలు ఇవ్వాలని 10 లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, సాధారణ సెలవులు, వేతనముతో కూడిన మేటర్నిటీ సెలవులు ఇవ్వాలని, రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయాలని, ఆశాలకు సంబంధం లేని రక్త పరీక్ష, గల్ల పరీక్ష, గల్ల సేకరణ పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ జిల్లా నాయకులు మనీ గోవిందస్వామి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై ఉపాధ్యక్షులు మమత హంస భువన జిల్లా సహాయ కార్యదర్శి కోకిల జ్యోతి మునిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ప్రమోట్ చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: తెలంగాణ రాష్ట్రం లాగా ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మినీ అంగన్వాడి వర్కర్లను మెయిన్ అంగన్వాడి టీచర్లుగా ప్రమోట్ చేయాలని ఏపీ ఫోరంఫర్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.వి. మునిరత్నం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలో జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు మాట్లాడుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న మినీ అంగన్వాడి వర్కర్లు మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని నిరంతరం పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినంత చలనం రాలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 306 ను విడుదల చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, మినీ వర్కర్లను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను నిజం చేశారని కొనియాడారు. ఏపీలో మాత్రం అంగన్వాడీలకు తీవ్రమైన అన్యాయం చేస్తూ, పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా వారి చేత పని భారంతో పాటు, వెట్టిచాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు ప్రజాప్రతినిధులుగా పనిచేసే ఎమ్మెల్యేలకు లక్షల్లో వేతనాలు పెంచుకుంటున్నారని కష్టపడే అంగన్వాడీలకు ఎందుకు వేతనం పెంచలేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కన్నా అంగన్వాడి టీచర్లు ఎక్కువ కష్టపడుతున్నారనే విషయం ప్రభుత్వాలకు తెలిసినా ఎందుకు నేమ్ చేయలేదని నిలదీశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేకమైన యాప్లు ఇచ్చి ఇబ్బందులు పెట్టిన అలుపెరగకుండా టార్గెట్ పూర్తిచేసి రిపోర్టులు సమర్పిస్తున్నా అటువంటి వారిపై సవత తల్లి ప్రేమ చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్పందించి మినీ వర్కర్లను ప్రమోట్ చేస్తూ, కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ ఇవ్వాలని, పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, వివిధ రకాల యాప్ల భారం తగ్గించాలని కోరారు.

ఎంఎస్ఎంఈ పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-కుప్పం: పోగురుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా నందు ఎంఎస్ఎంఈ పార్క్ పనులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ పీడీ వికాస్ మరమ్మత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుప్పం నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఎంఎస్ఎంఈ పార్క్ పనులు ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, కుప్పం ప్రజలు ఆర్థికంగా వృద్ధి చెందేలా అభివృద్ధి పనులు, పారిశ్రామిక అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేత డా సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు, టిడిపి నేతలు ప్రేమకుమార్, గోవిందస్వామి, బాబు, చంద్ర రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెంచలకోన ఆలయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-వెంకటగిరి: శ్రీ పెను శిల లక్ష్మీనరసింహ దేవస్థానం(పెంచలకోన క్షేత్రం) నందు. 8/5/25 తారీకు నుండి జరగబోయే పెనుశిల లక్ష్మీ నరసింహ వారు బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు గురించి చైర్మన్ శ్రీ చెన్ను తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఈవో ప్రధాన అర్చకులు వారు అందరూ కలిసి దేవస్థానం బ్రహ్మోత్సవాల విషయాల గురించి చర్చించి బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించాలని దానికి అందరూ సహకరించాలని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఎవరు ఏ బాధ్యతలు నిర్వహించాలని ఈ సమావేశంలో చర్చించి వారికి బాధ్యతలు అప్పగించి పై కార్యక్రమాలన్నీ దిగ్విజయంగా జరిగినందుకు మనస్ఫూర్తిగా అందరికీ అభినందనలు తెలియజేసుకుంటున్నామన్నారు.

రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

- ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారు ప్రతి ఒక్కరూ రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరుకున్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త కార్డులు జారీ, రేషన్ కార్డులు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు కూటమి ప్రభుత్వం జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కూడా కనిపిస్తాయని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తెలిపారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. నెల రోజులపాటు ఈ రేషన్ కార్డ దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చన్నారు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయన్నారు. ఈకేవైసీ పూర్తయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని కూడా ఆయన తెలిపారు. అర్హులు ఈ అవకాశం వినియోగించుకోవాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గంగమ్మ జాతర

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీల్లో బుధ వారం గంగమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు.జాతరల సందర్భంగా పంచాయతీలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామపంచాయతీ పెద్దలు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.గంగమ్మ తల్లి దర్శనం అనంతరం ఎమ్మెల్యే స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే పులివర్తి నాని"గంగమ్మ జాతర సందర్భంగా గ్రామ దేవతలను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,చంద్రగిరి నియోజకవర్గ ప్రజ లంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వర్షాలకు ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలను బుధ వారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జ ల వెంకట సుధీర్‌రెడ్డి పరామర్శిం చారు. మంగళ వారం సాయం త్రం కురిసిన వర్షాలకు ఏర్పేడు మండలం వికృతమాలల వద్ద ఎల్లప్పరెడ్డి, చిందేపల్లి ఎస్సీ కాలనీ వద్ద అంజనేయులు మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే మృతదేహాలకు పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొనారు.

భక్తిశ్రద్ధలతో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర -పాకాల : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాలను బుధవారం పాకాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని భారత మిట్టలో గల వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 18వ ఆరాధన ఉత్సవాలను విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఉదయం కంకణ ధారణ, అభిషేక పూజా కార్యక్రమాలు చేపట్టారు . మధ్యాహ్నం తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర హరికథ , బ్రహ్మంగారి కీర్తనలను ఆలపించారు. సాయంత్రం బ్రహ్మంగారి ఆరాధన, స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సతీమణి పరామర్శ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన శాఖమూరి సురేష్‌నాయుడు బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖకు రూ.10లక్షలు నష్టం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ శాఖకు సుమారు రూ. 10లక్షలు నష్టం వాటిల్లినట్లు ఆ శాఖ ఏఈ బాలాజీ బుధవారం తెలిపారు. మండలంలోని పెద్ద కన్నలి, కాసరం, పిల్లమేడు, దయనేడు, తదితర గ్రామాల్లో సుమారు 50 విద్యుత్ స్తంభాలు గాలి వానకు కూలిపోయినట్లు ఆయన చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఇందుకు సహకరించాలని ఆయన కోరారు.

18 నుంచి చిత్తూరు ప్రీమియర్ లీగ్ -1 - మ్యాచ్ లన్ని సిక్స్ కెమెరాస్‌తో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నాం

జిల్లా క్రీడాకారులు ఏపీఎల్, ఐపిఎల్ ఆడాలన్నదే లక్ష్యం

విశాలాంధ్ర-తిరుపతి: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్), ఆంధ్ర క్రికెట్ లీగ్ (ఏపిఎల్) తరహాలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చిత్తూర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (సిడిసిఏ) ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి చిత్తూరు ప్రీమియర్ లీగ్ (సిపిఎల్-1) నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)తెలిపారు. తిరుపతిలోని ఆయన నివాసం వద్ద బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రికెట్ ప్రేక్షకులను ఉత్సాహపరుస్తున్న ఐపీఎల్‌లో ఎలాగైనా ఆడాలని ప్రతి క్రీడాకారుడు కోరుకుంటారు. ఇండియా క్రికెట్ జట్టులో చోటు సంపాదించాలంటే ఐపీఎల్ లో సత్తా సాటితే ఎంపికవ్వడం ఖాయమన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ప్రయత్నిస్తూ ఉంటారు కానీ సరైన సదుపాయాలు లేక టాలెంట్ ఉన్నప్పటికీ చాలామంది క్రీడాకారులు రాణించలేకపోతున్నారన్నారు. అదేవిధంగానే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులకు ఆ అవకాశాలు తక్కువగా ఉందని, ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాల్లో టర్ఫ్ పిచ్చులు లేనందువలన పిల్లల ఎదుగుదల తగ్గిపోతున్నదని,ఈ కారణంతో క్రీడాకారులకు పెద్దగా అవకాశాలు రాకుండా పోతున్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పెద్దలను సంప్రదించి,జిల్లాలో టర్ఫ్ పిచ్చులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.రాబోవు రోజులలో జిల్లా నుంచి 30 నుండి 40 మంది వరకు ఏపిఎల్, ఐపిఎల్ కు ఆడాలన్నదే జిల్లా అసోసియేషన్ లక్ష్యమని,ఆదిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు.అందులో భాగంగా క్రింది స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు, సిపిఎల్ -1ను నిర్వహించాలని జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించిందన్నారు. దీనికి సంబంధించిన స్పాన్సర్లు అన్నీ కూడా ఇప్పటికే సిద్ధం చేశామని,ఈ నెల 18వ తేదీ నుంచి ఎస్వీ యూనివర్సిటీ క్రీడా మైదానంలో సిపిఎల్ టోర్నీ నిర్వహిస్తామన్నారు. 17 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు గల క్రీడాకారులు ఇందులో పాల్గొనవచ్చని,వచ్చే స్పాన్సర్ల నుంచి క్రీడాకారులకు లబ్ధి చేకూరేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఇందుకు 5 టీములను ఏర్పాటు చేస్తామని, మ్యాచ్ లన్ని 6 కెమెరాస్ తో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తామన్నారు. దీనివలన క్రీడాకారులకు మరింత ప్రోత్సాహంతో పాటు తమ క్రీడను మరింత మెరుగుపరుచుకోగలరని తెలిపారు.ఈనెల 11వ తేదీన లీలామహల్ సమీపంలోని కీస్ వికాస్(రీనెస్ట్) హోటల్లో 5 టీములకు ఆక్షన్ నిర్వహించనున్నామని, ఈ ఫ్రాంచైజ్ ను దక్కించుకోవాలనుకునే ఆసక్తి కలిగిన ప్రముఖ సంస్థలు ఇందులో పాల్గొని టీంలను దక్కించుకోవచ్చన్నారు.ఈ ఆక్షన్ ఉదయం 10 నుంచి 12:30 గంటల వరకు జరుగునని క్రికెట్ విజయ్ తెలియజేశారు.ఆపరేషన్ సింధుపై ఆయన స్పందిస్తూ భారతదేశ మొదలుపెట్టిన ఆపరేషన్ సింధు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అనంతరం రంజీ ట్రోఫీ క్రీడాకారులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సిపిఎల్-1 నిర్వహించడం సంతోష్ దాయకమన్నారు.ఇది క్రికెట్ క్రీడాకారులకు మంచి ప్లాట్ఫారం గా ఏర్పడుతుందని దీన్ని ప్రతి క్రికెట్ క్రీడాకారుడు సద్వినియోగం చేసుకొని సిపిఎల్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్ కుమార్, సంయుక్త కార్యదర్శి సతీష్ యాదవ్, మెంబర్స్ హరి, శివప్రసాద్, డి.వి రమణ, రంజి ట్రోఫీ, స్టేట్, జిల్లా సీనియర్ క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

12న శ్రీ కపిలేశ్వరాలయంలో పత్ర పుష్పయాగం

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయంలో మే 12వ తేదీన పత్ర పుష్పయాగం నిర్వహించనున్నారు. ఇందుకోసం మే 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ జరగనుంది.మే 12న ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారు, శ్రీ కామాక్షి అమ్మవారి ఉత్సవర్లకు నవ కలశ స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరుకు రసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్ర పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, వృక్షి, కనకాంబరంలతో పాటు బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్ర పుష్ప యాగ మహోత్సవం చేపట్ట నున్నారు.లోక క్షేమం కొరకు, ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్ర పుష్పయాగం నిర్వహి స్తారని అర్చకులు తెలిపారు.

వర్షానికి మామిడి రైతు అధోగతి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండలంలో బుధవారం సాయంత్రం ఈదురుగాలితో భారీగా వర్షం కురిసింది. ఈ గాలులకు మామిడి రైతులు మామిడికాయలు రాలిపోయి భారీ నష్టాన్ని చవి చూడాల్సి వచ్చింది, గత కొన్ని రోజులుగా ఈదురుగాలుల ప్రభావం ఎక్కువగా ఉంది దీనివల్ల మామిడి తోటలో మామిడికాయలు భారీ ఎత్తున రాలిపోయాయి,దీని మూలంగా కోలుకోలేని దెబ్బతిన్నట్లు మామిడి రైతులు తెలియజేస్తున్నారు. మామిడి రైతులకు ఈసారి ప్రభుత్వం తప్పకుండా ఆర్థిక సాయం అందించాలని తెలియజేస్తున్నారు.

గంగ జాతరలతో పులకించిన పల్లెలు

20 గ్రామాల్లో సారెను సమర్పించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : గంగమ్మ జాతరలతో పల్లెలన్నీ పులకించాయి.. పల్లెల్లో జన సందడి నిండుకుంది.. తిరుపతి రూరల్ మండలంలోని 20గ్రామాల్లో గంగజాతర నిర్వహించారు.తిరుపతి నగరానికి ఆనుకుని వున్న పల్లెల్లో గ్రామ దేవతలను ప్రత్యేకంగా పూజించారు.గంగ జాతర్లను పురస్కరించుకుని ప్రతి ఏటా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి చెవిరెడ్డి కుటుంబీకులు సారెను సమర్పిస్తుంటారు.గత 12ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయం కావడంతో బుధవారం చెవిరెడ్డి ఇద్దరు కుమారులు సారెను సమర్పించారు.గంగమ్మ జాతర్లు నిర్వహించే పల్లెలకు వెళ్లి సారె సమర్పించడంతో గ్రామస్తులు వారికి ఎదురెళ్లి స్వాగతించారు. 20 గ్రామాల్లో గంగమ్మ సారె సమర్పణ చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధవారం ఉదయం 7గంటలకు పేరూరు గ్రామంలో సారెను సమర్పించారు. మోహిత్‌రెడ్డి వెంట ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, వైస్ఎంపీపీ విడుదల మాదవరెడ్డిలతో పాటు స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీ, పార్టీ నేతలు హాజరయ్యారు.

ఆమనిగుంటలో 104 సేవలు

విశాలాంధ్ర–చౌడేపల్లి: చౌడేపల్లి మండలంలో ఆమనిగుంట విలేజ్ హెల్త్ క్లినిక్ లో డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఫ్యామిలీ సదస్సు కార్యక్రమం లో పాల్గొని గర్భవతులను బాలింతలను పరీక్షించి సూచనలు చేశారు.రక్తహీనత నివారణకు పౌష్టకాహారం తీసుకోమన్నారు.ల5 సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు వేయించారు. బి పి మరియు చక్కెర వ్యాధి గ్రస్థులను పరీక్షించి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ జి పవన్ కుమార్ సూపర్ వైసర్ బహావుద్దీన్ హెల్త్ అసిస్టెంట్ లు సుధాకర్,రమణ గీత మరియు ఆశాలు పాల్గొన్నారు..

ఉగ్రవాదుల భరతం పట్టిన

ఇండియన్ ఆర్మీ ధైర్య, సాహసాలకు సెల్యూట్

పల్లి నేని, గౌస్ బాషా.

విశాలాంధ్ర – చంద్రగిరి: మన భారతదేశంలో అశాంతిని, మారణహోమం సృష్టిస్తూ పాకిస్తాన్ అండతో దేశ సరిహద్దులకు అవతల దాక్కున్న ఉగ్రమూకల స్థావరాలను ఆపరేషన్ సింధూర్ చేపట్టి ధైర్య సాహసాలతో ధ్వంసం చేసిన భారత దేశ సైన్యానికి సెల్యూట్ చేస్తున్నట్లు డి.సి.ఎం.ఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రగిరి ఏ.ఎం.సి అధ్యక్షులు గౌస్ బాషా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉగ్రవాదులను అంతంచేదానికి పాకిస్తాన్ లోని 4, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో 6 చోట్ల ఉన్న ఉగ్రవాద శిక్షణ శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం చేసిన దాదులు ఉగ్రవాదులకే కాకుండా వారిని ప్రోత్సహిస్తున్న వారి గుండెలను సైతం బద్దలు కొట్టాయన్నారు. పాకిస్తాన్ ప్రజలకు చిన్న దెబ్బ తగలకుండా ఉగ్ర వాదుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని చేసిన దాదులు యావత్ ప్రపంచాన్ని అబ్బురపరిచాయని తెలిపారు. భారతీయులుగా తాము ఈ దాడులను సమర్థిస్తూ భారత సైన్యానికి సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఎంపీడీవోగా శిరీష బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర – గుడిపాల: గుడిపాల మండల నూతన ఎంపీడీవోగా శిరీష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఎంపీడీవోగా ఉన్న ఏవో కుమార్ పదోన్నతి మరియు బదిలీపై వేరే చోటకు వెళ్లిన నేపథ్యంలో, అనకాపల్లి నుండి బదిలీపై వచ్చిన శిరీష మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "అందరి సమన్వ యంతో మండల అభివృద్ధికి కృషి చేస్తాను" అని చెప్పారు. శిరీష బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సుమతి మురళి, నేతలు అరుణ్ కుమార్, శంకర్ చౌదరి, జయదేవ నాయుడు, రవి నాయుడు, అర్జున్, చిట్టి, విల్సన్ తదితరులు పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు. కార్యాలయ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.

పెండింగ్ డీఏ మంజూరు చేయండి

విశాలాంధ్ర– గంగవరం: పలమనేరు పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల సంఘ భవనము నందు బుధవారం అధ్యక్షులు రత్నారెడ్డి గారి అధ్యక్షతన సంఘ సమావేశం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ, పెన్షన్ పునరుద్ధరణ సరైనదే అన్న హైకోర్టు తీర్పు గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పే నిలుపుదల బిల్లు పార్లమెంట్లో ఆమోదించినందుకు నిరసనగా చెన్నైలో ఈ నెల 12, 13 తేదీలలో జరగనున్న 29 రాష్ట్ర ప్రతినిధుల సమావేశానికి ఆసక్తిగల సభ్యులను ఆహ్వానించారు. పెండింగ్లో ఉన్న డీఏ లు మంజూరు చేయాలని, 12వ పీఆర్సీ నియమించడంలో జాప్యం జరుగుతుం డడంతో కనీసం తాత్కాలిక భృతి అయినా మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సమావేశంలోసిద్ధ మనోహర్, సుబ్రహ్మణ్యం, పీటర్ త్యాగరాజు, వెంకట రమణ, సుబ్బన్న, వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

సింహ వాహనంపై కోనేటిరాయుడు

విశాలాంధ్ర– గంగవరం: మండలంలోని తిరుమల తిరుపతి అనుబంధ ఆలయమైన కీలపట్ల కోనేటిరాయ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా మూడవ రోజు ఉదయం సింహ వాహనంపై యోగ నరసింహ స్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలు చెక్కభజన నడుమ స్వామి వారికి కర్పూరం నీరాజ నాలతో మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే స్నాపన తీర్మాంజనం నిర్వహించారు. ఆపై సాయంత్రం ఉంజల సేవ మరియు రాత్రి ముత్యపు పందిరి వాహనం బకాసురవధ అవతారంలో శ్రీదేవి భూదేవి సమేత కోనేటి రాయుడు భక్తులకు దర్శనమిచ్చారు.

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

-హామీల అమలు దిశగా చర్యలు - స్వలాభం కోసం వేరు కుంపటి

- శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సమావేశంలో పలు అంశాలపై చర్చ - ఏకగ్రీవంగా చర్చనీయాంశాలపై తీర్మానం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సాధారణ సమావేశం బుధవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటేశ్వరబాబు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా సాగిన ఈ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సభ్యులందరి ఏకగ్రీవ ఆమోదంతో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ ఒక సంవత్సర కాలపరిమితితో ఏర్పాటు అయిన ఈ ప్రెస్ క్లబ్ కార్యవర్గం బాధ్యతలు చేపట్టి ఆరు నెలల కాలం గడిచిందన్నారు. కార్యవర్గం ఎన్నికైన రోజుల వ్యవధిలోనే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రెస్ క్లబ్ కు మున్సిపాలిటీకి చెందిన పాత ఈ సేవా కార్యాలయం వద్ద కార్యాలయానికి గదిని కేటాయించారని తెలిపారు. అలాగే ఈ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆ తర్వాత ఎన్నికైన కార్యవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణకు ప్రమాణ స్వీకారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమయంలో ఇదివరకు ప్రెస్ క్లబ్ కమిటీలో ఉన్న, సభ్యులు కొంత మంది వివిధ కారణాలతో తటస్థంగా ఉంటూ వచ్చారు. కమిటీ సభ్యులు పలుమార్లు ఆహ్వానం పలికితే కొంత మంది మాత్రం ప్రెస్ క్లబ్ కార్యాలయానికి రాగా మరికొంత మంది మాత్రం స్పందించ లేదు. నూతన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రెస్ క్లబ్ సభ్యులుగానున్న జర్నలిస్టు మిత్రుల సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. అందులో ప్రధానంగా ప్రెస్ క్లబ్ కు సొంత భవనం, జర్నలిస్టుల సంక్షేమ నిధి వంటి పలు హామీలు ఉన్నాయి. ప్రెస్ క్లబ్ సొంత భవనానికి అవసరమైన స్థలం విషయమై ఇప్పటికే ఎమ్మెల్యేతో చర్చించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సమయంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గంలో ఉంటూ జవాబుదారితనంతో వ్యవహరించకుండా స్వలాభం కోసం పలుచోట్ల పాల్పడిన వ్యతిరేక కార్యక్రమాల దృష్ట్యా కొంత మందిని తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో వారు తమ ప్రాబల్యం కోసం కొన్ని రాజకీయ శక్తులతో కలిసి తటస్థంగా ఉంటూ వచ్చిన కొంత మందితోపాటు మరి కొంత మంది కొత్త వారితో కలిసి పోటీ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని ఏకగ్రీవ నిర్ణయానికి ఈ సమావేశంలో సభ్యులు వచ్చారు. ప్రస్తుత ప్రెస్ క్లబ్ కార్యవర్గం తొలుత నిర్ణయించిన మేరకు ఏడాది పాటు కొనసాగుతుందని, ఆ తర్వాత సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆమోదంతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటైన పోటీ ప్రెస్ క్లబ్ ఎవరి కనుసన్నల్లో నదుస్తోందో స్పష్టతనిస్తోందనే అభిప్రాయాన్ని ఈ సమావేశంలో పలువురు వ్యక్తం చేశారు. అనంతరం ప్రస్తుత ప్రెస్ క్లబ్ లో ఉంటూ మరో వైపు వెళ్లిన వారి సభ్యత్వాలను పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సొంత భవన నిర్మాణం, జర్నలిస్టుల బీమా, రాజీవ్ నగర్ కాలనీలో ఇంటి స్థలాల విషయమై చర్చించి ఇచ్చిన హామీ మేరకు అమలు జరిగేలా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. తద్వారా హామీల అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కార్యవర్గ సభ్యులు ప్రకటించారు. కొంత మంది ఎటువంటి పత్రికలు, ఛానల్లో పనిచేయకుండా జర్నలిస్టులుగా చలామణి అవుతున్న విషయం సమావేశం దృష్టికి రాగా వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. జర్నలిస్టుల పేరుతో తప్పులు చేస్తున్న వారి పట్ల కఠిన వైఖరి అవలంభించి విలువల పరిరక్షణకు కృషి చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, పలు ప్రధాన పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

లాడ్జీలో బసచేసే వ్యక్తుల వివరాలు బహిర్గతం చేయకూడదు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: లాడ్జీల్లో బసచేసే వ్యక్తుల వివరాలను మరొకరికి ఇవ్వరాదని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి అన్నారు. తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని లాడ్జీ ఓనర్లు, మేనేజర్లతో శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రిసెప్షన్‌రిజిస్టర్‌లో లాడ్జీకి వచ్చే వ్యక్తుల వివరాలను అన్ని ఆధార్‌కార్డుతో సహా నమోదు చేయాలన్నారు. ఆటోడ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్ల ద్వారా భక్తులను మభ్య పెట్టి వారి నుంచి అధిక వసూళ్లకు పాల్పడకూడదన్నారు. లాడ్జీ రిసెప్షన్ వద్ద గదుల వివరాలు, దాని ధరలు భక్తులకు తెలిపే విధంగా బోర్డును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంబంధిత లాడ్జీల వద్దకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ గోపి తదితరుల పాల్గొన్నారు.

కిషోరీ వికాసం కార్యక్రమం

విశాలాంధ్ర– బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఒకటవ నెంబరు అంగన్వాడి కేంద్రం నందు బుధవారము కిషోరీ వికాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాలిక విద్య పౌష్టికాహార ప్రాముఖ్యత బాల్య వివాహం వల్ల కలుగు నష్టాలు ఋతు చక్రం పరిశుభ్రతల గురించి పరిసరాలలో నివసించు యుక్త వయస్సు అమ్మాయిలకు బోధించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు నిర్మలమ్మ నిర్మల పోలీస్ మహిళా పోలీస్ వనిత మాట్లాడుతూ సైబర్ నేరాలు చెడు మంచి స్పర్శ వ్యక్తిగత శుభ్రత యుక్త వయస్సుల పైన మీడియా ప్రభావం గురించి తెలిపారు. ఈ కార్యక్ర మంలో కిషోరి బాలికలు హెల్పర్ దీప ఆశాలు పాల్గొన్నారు.

రైతుల కోసం 'స్కిల్ అప్ చిత్తూరు

డిజిటల్ ట్రైనింగ్ కార్యక్రమం

విశాలాంధ్ర – గుడిపాల: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ పరిజ్ఞానాన్ని అందించేందుకు 'స్కిల్ అప్ చిత్తూరు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నారగల్లు మరియు ఏ.ఎల్.పురం రైతుసేవ కేంద్రాల్లో నిర్వహించబడింది. ఈ శిక్షణలో 30 మంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, వ్యవసాయ యాప్ల వినియోగం, డిజిటల్ పేమెంట్లు, వాతావరణ సమాచార నిర్వహణ, మార్కెట్ ధరల విశ్లేషణ, యూట్యూబ్ ఛానల్ నిర్వహణ వంటి ఆధునిక డిజిటల్ నైపుణ్యాలు అందించబడ్డాయి. ప్రతి రైతు తన పరిధిలోని కనీసం పది మంది రైతులకు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవాలన్న లక్ష్యంతో ఈ శిక్షణను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ మరియు గుడిపాల వ్యవసాయ అధికారి శ్రీమతి వి. మాధవి గారు పాల్గొని రైతులకు మార్గనిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో రైతన్నలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సమన్వయంతో ట్రాఫిక్ సమస్య పరిష్కరించుకుందాం

-వారం లోపు ఆక్రమణలు తొలగించాలని నోటీసులు
-పచ్చికాపల్లం లో డీఎస్పీ. సయ్యద్ మహమ్మద్ అజీజ్.
విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పోలీసులకు, పంచాయతీ అధికారులకు స్థానికులు సహకరిస్తే అందరి సమన్వయంతో పచ్చికాపల్లం లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని నగరి డీఎస్పీ సయ్యద్ అహ్మద్ అజీజ్ అన్నారు. మే 28న 'పచ్చికాపల్లంలో ఆక్రమణలు' అనే శీర్షిక న విశాలాంధ్ర లో ప్రచురితమైన విషయం విదితమే. ఈ క్రమంలో బుధవారం పచ్చికాపల్లం లోని రహదారికిరువైపుల ఉన్న వర్తకులతో మహాభారతం ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చికాపల్లంలో ఎక్కువగా రహదారి పైకి ఆక్రమణలు చెయ్యడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భారీ వాహనాలు, అత్యవసర వాహనాలు ట్రాఫిక్‌లో ఆగిపోతున్నాయని అన్నారు. అందరి సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టాలని అన్నారు. అనంతరం పచ్చికాపల్లంలో పర్యటించి ఆక్రమణదారులతో చర్చించారు. వారం రోజుల్లో ఆక్రమణ దారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని పంచాయతీ కార్యదర్శితో కలసి నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటసుబ్బయ్య పంచాయతీ కార్యదర్శి సాయి భవాని, సర్వేయర్ దేవిక, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాఖలో షుగర్, బీపీకి ఉచితంగా మందులు : డాక్టర్ దీపిక

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రభుత్వ ఆయుర్వేద శాఖ డిఎం పురం గ్రామంలో బిపి షుగర్ వ్యాధి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఎస్ దీపిక తెలిపారు. మండల పరిధిలోని డిఎం పురం గ్రామంలో దాదాపుగా 50 సంవత్సరాలు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఉందన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ గ్రామస్తులు ఆయుర్వేద వైద్యశాల వర్షం పడితే ఉరుస్తోందని తెలియజేశారు. వైద్యశాల భవనాన్ని మరమ్మతుల చేపట్టాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతి అందించారు. ఎమ్మెల్యే కూడా మరమ్మతులకు హామీ ఇచ్చినట్లు డిఎం గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ వైద్యశాలలో కాంపౌండర్ పిటిఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఒక వైద్యాధికారిని పోస్ట్ తప్ప మిగిలిన మూడు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పై అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు గ్రామస్తుల పేర్కొన్నారు. మోకాళ్ళ నొప్పులు దీర్ఘకాలిక వ్యాధులకు కూడా మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు వైద్యాధికారిని పేర్కొన్నారు. చాలామంది రోగులకు కీళ్లనొప్పులు, షుగరు, బిపి తగ్గినట్లు రోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆయుర్వేద వైద్యశాలపై జిల్లా అధికారులు స్పందించి అన్ని పోస్టులు భర్తీ అయ్యేటట్లు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయుర్వేద మందులు వాడితే వ్యాధి దూరం ఆయుర్వేద మందులు ప్రభుత్వ ప్రతి జబ్బుకు ఉచితంగా మందులు సరఫరా చేస్తుందని వీటిని వ్యాధి(రోగులు) సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిని ఎస్ దీపిక కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయుర్వేద వైద్యశాలపై కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రులను ఉచితంగా రోగులకు సరఫరా చేస్తున్నారని వీటిని క్రమం తప్పకుండా వాడితే రోగులు నిరూపించుకోవచ్చన్నారు. మండలంలోని డిఎం పురం గ్రామంలో ఉండడం గ్రామీణ ప్రజలకు ఓ వరం అన్నారు.

నాంచారమ్మ ఆలయ పూజారి జగన్నాథం మృతి



విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండలంలో తిమ్మిరెడ్డి పల్లె కట్టమీద వెలిసియున్న నాంచారమ్మ ఆలయ పూజారి బూసి పల్లెచెందిన ఈయన తేనేపల్లి జగన్నాథం రెండు నెలలుగా ఆరోగ్యం బాగాలేక మృతి చెందాడు. గత రెండు సంవత్సరాలగా నుండి భక తీసుకునే వారు పూజారి మృతితో ప్రజలు భక్తులు దుఃఖాచారములతో మునిగిపోయారు.

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న బన్సల్ క్లాసెస్ పై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి బైరాగిపట్టెడ లో ఉన్నటువంటి బన్సల్ క్లాసెస్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి మాట్లాడుతూ బన్సల్ క్లాసెస్ అనే కోచింగ్ సెంటర్ పేరుతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇంటర్మీడియట్ నడుపుతున్నారన్నారు. అక్రమంగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లితండ్రులను మోసం చేస్తున్నారని వెంటనే బన్సల్ క్లాసెస్ పై చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. విద్యాశాఖ అధికారులకు అనేక సార్లు విన్నపించుకున్న వారు మాత్రం వాళ్లకి ముడుపులు అందితే చాలు అనే విధంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని మాట్లాడారు. ఇలాంటి విద్యాసంస్థలు ఎన్నో కాఫీయాగా ఏర్పడి కోచింగ్ సెంటర్లు పెట్టుకొని ఇంటర్మీడియట్ నడుపుతూ పరీక్షా సమయంలో విద్యార్థుల జీవితాలతో చెల్లగాట మాడుతున్నారని వారన్నారు. అదేవిధంగా జేఈఈ మెయిన్స్, నీట్ బోర్డులు పెట్టుకొని ఎక్కడో వచ్చినటువంటి ఆల్ ఇండియా ర్యాంక్స్ ని వీళ్ళు మోస పూరితంగా వారి యొక్క బ్యానర్స్ లో వేయించు కొని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. బన్సల్ క్లాసెస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేకుంటే ఏఐఎస్ఎఫ్ ధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆర్ఐఓ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి కుమార్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి .ఉదయ్ కుమార్, సి. ప్రవీణ్ కుమార్ , తిరుపతి జిల్లా ఆఫీస్ బేరర్స్ హరికృష్ణ, ఓం రాజు, రాష్ట్ర సమితి సభ్యులు సాధిక్ బాబు, జగదీష్, రంజిత్ తిరుపతి నగర్ నాయకులు సుబ్బు, విష్ణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

వీపిఆర్ సహకారంతోనే మైనింగ్ అనుమతులు

వెంకటగిరి రాజాలకు చెందినలిశ్రీ కళ్యాణరామ కంపెనీ కీలక ప్రకటన

విశాలాంధ్ర -వెంకటగిరి : వెంకటగిరి రాజా లకు చెందిన మైనింగ్ ప్రధాన గణిత సంబంధించి అనుమతులు ఇవ్వడంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ వంతు సహకారం అందించారనివెంకటగిరి రాజాలకు చెందిన శ్రీ కళ్యాణరామ కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం కీలక ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. వెంకటగిరి కేంద్రంగా తమ మైనింగ్ కంపెనీ పనిచేస్తుందన్నారు. సైదాపురం మండలం, కలిచేడు గోకులబ్రిందవనం గ్రామాలలో మైకా, క్వార్ట్జ్ మరియు ఫెల్డ్‌స్పార్ క్వారీలను కలిగి ఉన్నామన్నారు. తాము 1920లు/1930ల నుండి రాష్ట్రంలో మచ్చలేని రికార్డుతో మా మైకా, క్వార్ట్జ్ ఫెల్డ్‌స్పార్ క్వారీలను నిర్వహిస్తున్నామని మా ఐదవ తరం కుటుంబ సభ్యులు క్వారీయింగ్ కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్నారు. దయచేసి కొందరు సొంత ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి తమను లాగ వద్దన్నారు. వాస్తవాలను ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. కొందరు స్వార్థ ప్రయోజనాలు మరియు తప్పుదారి పట్టించే ప్రాధాన్యతల కారణంగా మా క్వారీలు ప్రస్తుతం పనిచేయడం లేదని. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బలవంతం చేశారని కొందరు చెప్పడం అవాస్తవాలు అన్నారు. తమ క్వారీలకు అనుమతులకు విపిఆర్ చేసిన సహకారాన్ని ఆ ప్రకటనలో గుర్తు చేసుకున్నారు

ప్రవేట్ మందుల షాపు ప్రారంభం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో పశువుల వ్యాధుల నివారణకు కార్తీక్ ప్రైవేట్ మందుల దుకాణాన్ని బుధవారం ఎస్సై విశ్వనాథ నాయుడు ప్రారంభించారు. ఈ ప్రైవేట్ మందుల దుకాణాన్ని మండల పాడు రైతులకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నామని యజమాని ప్రవీణ్ వెల్లడించారు. వాతావరణంలో ఏర్పడే మార్పుల వల్ల వచ్చే మూగజీవాల వ్యాధులు నివారణకు అవసరమైన మందులను తగ్గింప ధరలకే పాడు రైతులు అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, పాడి రైతు శేఖర్ నాయుడు,బాలాజీ నాయుడు, సురేంద్ర, పాడి రైతులు పాల్గొన్నారు.

కోడూరు జయప్రకాష్‌కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో రాయలసీమ రచయితుల కథలు పరిశీలన అనే అంశంపై పరిశోధనా గంధాన్ని సమర్పించినందుకు కోడూరు జయప్రకాష్ కు యూనివర్సిటీ డాక్టర్ ప్రధానం చేసింది.ఈ పిహెచ్ డి సిద్ధాంత గ్రంథానికి పర్యవేక్షకులుగా ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి వ్యవహరించారు.కోడూరు జయప్రకాష్ అనేక పరిశోధన వ్యాసాలను వివిధ పత్రికల్లో ప్రచురించారు.జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అనేక పరిశోధన పత్రాలను సమర్పించారు.

నేటి నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

సిపిఎం అగ్రనేతలు ఎంఏ బేబీ, బీవి రాఘవులు రాక

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలో ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని, సమావేశాలకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు తెలిపారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో పాతికేళ్ల తర్వాత రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశాలకు ప్రతి ఒక్క కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు వెచ్చించకూడదు అని బిజెపి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో సిపిఎం చేపట్టబోయే పోరాటాలకు కలిసి వచ్చే శక్తులును కలుపుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని చెప్పారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర-పెద్దపంజాణి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరగవలసిన సర్వసభ్య సమావేశం సరైన కోరం లేకపోవడంతో వాయిదా పడింది. ఎంపీపీ రెడ్డప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించ దలిచారు అయితే మొత్తం 17 మంది ఎంపీటీసీలు ఉండగా కోరం కనీసం 9 మంది ఎంపీటీసీలు అయినా హాజరు కావాలి అయితే కేవలం కేవలం కేలవాతి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం మినహా అందరూ ఎంపీటీసీలు గైర్హాజరు కావడంతో విధి లేక సభ వాయిదా వేశారు. అంతకుముందు వైసీపీకి సంబంధించిన ఎంపీటీసీలు తమకు సరైన విలువ ఇవ్వడం లేదని వైస్ ఎంపీపీ జీడి బాబు మరియు జడ్పిటిసి సుష్మ కీర్తి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి తమకు సరైన న్యాయం చేకూరి వరకు సమావేశానికి హాజరు కాబోమని ఎంపీడీవో బాలాజీకి వినతి పత్రం అందజేశారు.

మన్నెం వీరునికి ఘన నివాళి

విశాలాంధ్ర-చిత్తూరు: భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్, శిక్షణ కలెక్టర్ నరేంద్ర పాడల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ పాత గ్రీవిన్స్ హల్ నందు శిక్షణ కలెక్టర్ నరేంద్ర పాడల్ తోకలసి అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుని తెలిపారు. జాతికి అల్లూరి సీతారామరాజు చేవలు చాలా గొప్పవని, అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తి కలెక్టరేట్ ఏఓ.కులశేఖర్, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి చేయండి

కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి: స్మార్ట్ సిటీలో భాగంగా నగరంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షితో కలసి సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, చైర్మన్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అన్ని అనుమతులు మంజూరు చేశామని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని గడువు లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఏఈకాం ప్రతినిధులు బాలాజి పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌కి ఘన స్వాగతం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీసిటీ పర్యటనలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ నివాసం వద్ద సులూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, టిడిపి నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్, పెంచలకోన దేవస్థాన మాజీ చైర్మన్ తానంకి నానాజీ ఘన స్వాగతం పలికారు. భారీ నిమ్మకాయల మాలను క్రేన్ ద్వారా లోకేష్ కు వేశారు. మంత్రి లోకేష్ గంగ ప్రసాద్ తో పార్టీ విషయాలపై రెండు నిమిషాలు చర్చించారు. అనంతరం నాయకులకు కార్యకర్తలకు కరచాలనం చేసి శ్రీ సిటీ కి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కొక్కుశంకరయ్య, టిడిపి నాయకులు పచ్చా మాధవ నాయుడు, ఏజీ కిషోర్, సాయి, తాటిపర్తి శ్రీనివాసరెడ్డి, దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి, నాయుడుపేట టిడిపి నాయకులు ధారా రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

విశాలాంధ్ర-తిరుపతి: గంగమ్మ ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ భక్తులతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ల వద్ద భక్తుల మధ్య తోపులాట జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆలయ ఈ.ఓ. జయకుమార్, ఏసీపీ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌తో ప్రజల ప్రాణాలు రక్షించవచ్చు

- అంబులెన్స్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- అమరా ఆసుపత్రి తరఫున అత్యవసర వైద్యం అందించడానికి సిద్ధం: అమర్ రాజా హాస్పిటల్ ఎండి

విశాలాంధ్ర-చిత్తూరు: రాజన్న ఫౌండేషన్స్ ద్వారా కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చిత్తూరు జిల్లాకు ఒక అంబులెన్స్, పాఠశాల ఆధునీకరణకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ.35 లక్షల విలువ గల అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబ్యులెన్స్‌ను చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్, కె.మురళి మోహన్ లతో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, అమర్ రాజా ఆస్పత్రి ఎండి డా.రమాదేవి, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న ఫౌండేషన్ ద్వారా కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు రూ.35 లక్షలతో అంబులెన్స్, పూతలపట్టు నియోజకవర్గం పి.కొత్తకోట పాఠశాలకు రూ.15 లక్షలు మొత్తం రూ.50 లక్షల రూపాయలు అందించడం జరిగింది. అంబులెన్స్ లో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అడ్వాన్స్ సిఆర్‌పి సౌకర్యం ఉన్నాయన్నారు. జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం కోరిక మేరకు రాజన్న ఫౌండేషన్ ద్వారా అందించిన అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడంలో సహాయపడుతుందన్నారు. పాక్ తీవ్రవాద చర్యకు బదులిస్తూ భారత్ చేసిన వైమానిక దాడులకు చిత్తూరు నియోజకవర్గ ప్రజల తరఫున అభినందనలు తెలిపారు. తీవ్రవాదాన్ని తరిమికొట్టడానికి భారత ప్రధాని నరేంద్ర మోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం, భారత సాయుధ దళాలు తీసుకుంటున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నానన్నారు.పూతలపట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రాజన్న ఫౌండేషన్స్, అమరాజ సంస్థ, అమరా ఆసుపత్రి సంయుక్తంగా జిల్లాకు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ కలిగిన అంబులెన్స్ పి.కొత్తకోటలో ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణకు ఆర్థిక సహాయం అందించారన్నారు. పూతలపట్టు నియోజకవర్గం పి.కొత్తకోట నుండి చంద్రగిరి నియోజకవర్గం వరకు ఉన్న జాతీయ రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నవని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సహాయంతో ఆసుపత్రికి తరలించడానికి ఈ అంబులెన్స్ ఉపయోగపడుతుందన్నారు. భారత ప్రభుత్వం ఆర్మీ ద్వారా ఆపరేషన్ సింధూర్‌ను సమర్థవంతంగా నిర్వర్తించిందని, ఉగ్రమూకలను అంతం చేయడంలో భారత ప్రభుత్వానికి పూతలపట్టు నియోజకవర్గ ప్రజల తరఫున పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. అమర్ రాజా ఆస్పత్రి ఎండి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి రూ.35 లక్షలతో అంబులెన్స్ ను అందించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర వైద్య సేవలను అందించడంలో వైద్య వ్యవస్థ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు. చిత్తూరు జిల్లా తన పుట్టినిలు అని, అత్యవసర వైద్య సేవలు అందించడం లో అమరా ఆసుపత్రి తరఫున సహాయం అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డా.పద్మాంజలి, మెడికల్ సూపర్‌ండెంట్ డాక్టర్ ఉషశ్రీ అపోలో హెడ్ నరేష్ కుమార్ రెడ్డి సంబంధిత డాక్టర్లు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలేరమ్మను దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు

- ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేటి గంగా ప్రసాద్
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ
- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ
- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో వెలసిన పోలేరమ్మ జాతర మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేటి గంగా ప్రసాద్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు తానంకి నానాజీ, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు, వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, శిరసనం భేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, బాలచంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ,నెలవల రాజేష్,పార్థసారథి, చైర్మన్ నానాబాల సుబ్బారావు, పసల గంగా ప్రసాద్, దార్ల రాజేంద్ర, ధనంజయ, పలుకురు ముత్యాలయ్య, కమిటీ సభ్యులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వి వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జి.రవి ప్రభు

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్‌గా రెండోసారి డాక్టర్ జి.రవి ప్రభు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు, పారామెడికల్ విద్యార్థులకు, మెరుగైన వైద్య విద్యను అందించాలని, వైద్య అధ్యాపకులు ఉద్దేశించి ప్రసంగించారు, అందరి సహకారాలతో ఎస్‌వి వైద్య కళాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముందు ఉంచాలని దానికి అందరు సహాయ, సహకారాలు అందించాలని, అప్పుడే పేద రోగులకు మెరుగైన వైద్యం అందించగలమని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు.తదుపరి రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్‌గా మొట్టమొదటిసారిగా డాక్టర్ జె.రాధా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో రుయా ఆసుపత్రిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెరుగైన వైద్యం అందించే, పేద రోగల ఆసుపత్రిగా పేరు గడించాలని, ఈ సందర్భంగా అందరి వైద్యులను, వైద్య సిబ్బందిని, నర్సింగ్ సిబ్బందిని, రుయా అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందిని, కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల, వైస్ ప్రిన్సిపాల్స్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డిఎస్ఎన్ మూర్తి, డాక్టర్ ఏఎస్ కిరీటి, డాక్టర్ సునీత, వైద్య అధ్యాపకులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఎస్వీ వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడే శ్రీసిటీలో ఎల్జి ఎలక్ట్రానిక్స్ కంపెనీకి మంత్రి నారా లోకేష్ భూమిపూజ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు శ్రీసిటీలో పారిశ్రామిక వేగం పరుగులు తీస్తోంది.టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే పారిశ్రామీకరణ వైపు దృష్టి సారించింది. ఇందులో భాగంగానే కొరియాకు సంబంధించిన ఎల్జి ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో మే 8వ తేదీన శ్రీసిటీ పరిధిలోని కొల్లడం గ్రామానికి సమీపంలో ఎల్జి ఎలక్ట్రానిక్స్ కంపెనీకి రాష్ట్ర ఉన్నత విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ భూమి పూజ చేయనున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజే భరత్, భారత్లోని కొరియా రిపబ్లిక్ రాయబారి శ్రీలీసియోంగ్-హో, ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇంక్, హోమ్ సొల్యూషన్ సీఈవో శ్రీజేచియోల్ లియు, ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇంక్, ఎకో సొల్యూషన్ సీఈవో శ్రీజేసంగ్ తదితరులు హాజరవుతున్నారు. కాగా మొదటి విడతగా 247 ఎకరాలలో ఎల్జి కంపెనీ ఏర్పాటు అవుతోంది. 5001 కోట్ల రూపాయల వ్యయంతో కంపెనీ నిర్మించనున్నారు. కంపెనీ నిర్మాణం పూర్తయితే రిఫ్రిజిరేటర్స్, ఎయిర్ కండిషనర్స్, వాషింగ్ మిషన్, టీవీ సెట్స్, హీట్ ఎక్స్ఛేంజర్స్, కంప్రెసర్, ఇతర విడిభాగాలు తయారవుతాయి. ఈ కంపెనీ ఏర్పాటు వల్ల దాదాపు 6000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతోపాటు ఎల్జీ కంపెనీ సమీప ప్రాంతాలు కూడా వ్యాపార అభివృద్ధి జరగనుంది. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్ మే 8వ తేదీన గురువారం ఉదయం 11 గంటల సమయంలో శ్రీసిటీ కొల్లడం గ్రామం వద్ద ఎల్జి ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఎల్జీ కంపెనీకి సంబంధించిన ప్రతినిధులు పూర్తి చేయడం జరిగింది. కాగా మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఎల్జి కంపెనీకి భూమి పూజ జరగనున్న దృశ్య శ్రీసిటీ డిఎస్పి పైడేశ్వరరావు, సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 50 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.